# కక్ష

## నిడదవోలు మాలతి

చల్లని సాయంవేళ గోపాలరావు షికారుగా నెమ్మదిగా ఏవేవో భావాలు కలుపుకుంటూ అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్నాడు. వెనకే సుమిత్ర సప్తపాతాలు తొక్కుతున్నట్టు అనుసరిస్తుండగా కొంగులు ముడివేసినట్టు మధ్యలో మూడేళ్ల జయ ముందు పోతున్న తండ్రిని వెనక్కి వెనకబడుతున్న తల్లిని ముందుకి లాగుతూ వారి మధ్య దూరాన్ని సవరిస్తోంది. మ్యునిసిపల్ స్కూలు వరకూ వచ్చేసరికి సుమిత్ర తలెత్తింది.

అదుగో-చూశారా? అంది సుమిత్ర, జయని వెనక్కిలాగి గొలుసుకట్టుగా జయ గోపాలరావుని లాగింది.

గోపాలరావు సుమిత్ర చూపించిన వేపు చూసి, "ప్చ్" అన్నాడు మళ్ళీ ముందుకు సాగుతూ.

బాంబే కేక్ !.... పాలకోవాతో చేసిన బాంబే కేక్ .... విచిత్రమైన రాగవరసలో అరుస్తున్న ఆ కుర్రాడ్ని గోపాలరావు మరొకమారు మెడ తిప్పి చూడకుండా ఉండలేకపోయాడు.

పుట్టి గుడ్డి కాదు మంచి తెలివైన వాడిలా ఉన్నాడు ప్రయత్నిస్తే బాగుపడొచ్చు అన్నాడు స్పెషలిస్టు గోపాలరావు ఆలోచిస్తూ అడుగువేస్తు.

అతడు మొదట ప్రదర్శించిన నిర్లక్ష్యానికే ఇంకా కోపంలో ఉన్న సుమిత్ర మాటాడలేదు.

అమ్మా! ప్వచ్చా! .... జయ ఒక చేయి నోటిలో పెట్టుకుని ఒక చేతితో సుమిత్ర చీరకుచ్చెళ్లు లాగుతూ....

ఇంటిదగ్గర ఇస్తాలే.... అంది సుమిత్ర గోపాలరావు వేపు చూస్తూ జయకి అలాటి మద్యేమార్గాలు అంతగా రుచించవేమో ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేదు.

ఇదంతా చూస్తూనే ఉన్నట్టు ఆ మిఠాయివాలా మరోమారు ప్రసారం చేశాడు, బా .... మ్.... బే.... కేక్ .... అంటూ.

ఇప్పుడు కాదన్నానా? - సుమిత్ర విసురుగా రోడ్ మధ్యకి నడిచింది. గోపాలరావు చటుక్కున ఆమె రెక్క పుచ్చుకొని వారకి లాగుతూ ముందు లారీ చూసుకో .... అన్నాడు.

నాక్కఱ్ఱాయి లెండి. అంది ఆమె రెక్క విడిపించుకుంటూ.

కాదన్నానా ? అన్నాడు గోపాలరావు హేళనగా బహు సుందరాలయిన ఆలోచన యుగ్మంచూసి కాదూ పెళ్ళిచేసుకున్నది.

బామ్ బే కేక్ వెనక వస్తూనేవున్నాడు జయ గమనిస్తూనే ఉంది.

సుమిత్రకి బాగా కోపం వచ్చేసింది.

వంత ప్రయత్నం చెయ్యక పోవడం గోపాలరావు కోపకారణాలు. ప్రస్తుతం వాటి తాలూకు జ్ఞాపకాలు మర్చిపోవ డానికి ప్రయత్నిస్తూంటే....

నాన్నా! కేకు....అంటూ గేటు దగ్గిర ఆడుకుంటున్న జయ ఆ బాంబే కేక్ వాలాని వెంట బెట్టుకుని లోపలికివచ్చింది.

ఇంట్లో బిస్కెట్లు ఉన్నాయి కదా! ఇప్పుడేం వొద్దు.

అమ్మా!........జయ రాగాలాపన ప్రారంభించింది.

ఆ కుర్రాడుకూడా, తీసుకోండి సార్! బిస్కెట్సు కన్నా చాలా బాగుంటుంది సార్! పాలకోవాతో స్పెషల్‌గా తయారు చేసింది.

గోపాలరావు, ఎలా చేస్తారు? అని అడిగాడు అతని కళ్ళకేసి కౌతుకంతో చూస్తూ.

కుర్రాడు హఠాత్‌గా స్టిఫ్ అయిపోయి అది ప్రొఫెషనల్ సీక్రెట్ సార్! అన్నాడు.

గోపాలరావు ఫక్కున నవ్వేశాడు - గట్టి వాడివేనోయ్, అని.

నాన్నా హుఁ....హుఁ...జయ అతని షర్టు పట్టుకుని లాగసాగింది.

"చూడండిసార్! బాగుంటేనే డబ్బు లివ్వండి. లేకపోతే ఇవ్వొద్దు" ఒక ముక్క తీసి గోపాలరావుచేతిలో పెట్ట బోయేడు జయ లాక్కుని పారిపోయింది అది చూసినట్టు ఇంకొకటితీసి మీరు తిని చూడండిసార్!" అన్నాడు.

గోపాలరావు అప్రయత్నంగానే అందుకుని పరీక్షగా చూస్తూ "మీది ఈవూరేనా?" అని అడిగేడు!

ఆ కుర్రాడు విచారంగా మొహం పెట్టి 'కాదండీ! మాది బొబ్బిలి' అన్నాడు.

'ఏఁవిటీ? ఆంధ్రదేశం ఆకొన నుంచి ఈకొనకి ఈపనికోసం వచ్చేవా' అన్నాడు గోపాలరావు ఆశ్చర్యంగా.

ఈ పనికోసంఅని వచ్చావా? అతడి మొహంలో రౌద్రం, శోకం ఉప్పెనగా ఎగసి చప్పున చల్లారిపోయేయి. మరు క్షణంలో 'వెలమదొరబిడ్డని' అన్నాడు బొంగురుపోయిన గొంతుతో. ఎదలో ఏదోమూల నరాన్నిపట్టి బాదినట్టయింది గోపాలరావుకి. సుమిత్రకికూడా మానుతున్న గాయ మేదో రేపేం అన్న ఆలోచన గుండెల్లో గుచ్చుకుంటే. ఇంగ్లీషు పద్ధతిలో క్షమార్పణ చెప్పు కోడంకూడా ఎబ్బెట్టు అనిపించి ఇద్దరూ మౌనమే వహించేరు.

ఆ కుర్రాడు ఏ కథల బరువు కదిలించిందో అన్నట్టు కూలబడిపోయి మెల్లిగా తన కథ ప్రారంభించేను ముందే చెప్పి నట్టు వాళ్ళది బొబ్బిలి వెలమల వంశం. నలుగురాడ పిల్లలు, ఆరు గురు మొగ పిల్లల్లో. కడగొట్టు తునక వీడు అప్పటికి ఐదేళ్ళ పిల్లాడు కొత్తగా స్కూల్లో వేశారు నాలుగు రోజులు వెళ్ళాడేమో. ఐదో రోజు తోటిపిల్లలే ఇద్దరు కలిసి తనని దారితప్పించేశేరు. అంతే తను మళ్ళీ కన్నవాళ్ళ మొహం చూడలేదు. ఆ తీసుకు రావడం తీసుకు రావడం ఇప్పుడు పెంచుకుంటున్న వాళ్ళు ఈ ప్రాంతానికి తీసుకొచ్చేశారు తను ఏడ్చినా, అర్చినా, పారిపోవడానికి ప్రయ త్నించినా లాభం లేకపోయింది. ఒక

రాత్రివేళ జిల్లేడుపాలు కాచి కళ్ళలో పోసి కళ్ళు కాల్చేశారు. అదుక్కు రమ్మని రోజూ పోరుపెట్టేవారు. తను మాత్రం ఒప్పుకోలేదు. ఒకళ్ళకి ఇవ్వవలసిన చెయ్యి కాని పుచ్చుకోవలసిన చెయ్యి కాదు అంది. అమావాస్య అర్ధరాత్రి పుట్టాను. చక్రవర్తినైనా కావాలి గజదొంగనైనా కావాలి కాని బిచ్చ గాణ్ణి మాత్రం కాను అన్నాడట. ఆ వయసులో ఆ తెలివితేటలకీ, ఆ మొండె తనానికి (వాళ్ళు కొట్టిన దెబ్బలకు ఓర్చు కుని) వాళ్ళు ఆశ్చర్యపోవడ మెతప్ప మరేం చెయ్యలేకపోయారట. ఆఖరికి ఈ బాంబే కేక్ అమ్మకం పెట్టించేరు అతని చేత. అప్పటికి తొమ్మిదేళ్ళవయసు. అప్పట్నుంచి ఈ వ్యాపారంలోనే ఉన్నాడట.

సుమిత్ర కనుకొలుకుల్లో నిలిచిన కన్నీటిచుక్క రాలి చేతిలోని ఎంబ్రాయిడరీ ఫ్రేంలో ఇంకిపోయింది. గోపాల రావు అయ్యో! అన్నాడు. మళ్ళీ గోపాల రావే అడిగేడు మరి నిన్నెవరూ మోసం చెయ్యరూ ? అని.

అక్రూరాడు గర్వంగా నవ్వేడు— సామాన్యంగా చెయ్యరండీ! ఎవరైనా ఒక్కసారి ప్రయత్నించినా, ఆదగ్గిరో ఉన్నవాళ్ళెవరైనా వాణ్ణి పట్టుకుని చితగ్గొట్టి వదిలేస్తారు. ఒకసారు అలాగయింది. ఒక్కోమారు చెల్లని డబ్బులు వచ్చేస్తుంటాయికూడా. పోనీండి. ఏం చేస్తాం. రెండుకళ్ళూ పెట్టుకునికూడా అలా మోసపోయేవాళ్ళు ఎంతమందిలేరు అన్నాడు వస్తానండీ. ఇక్కడే చాలా ఆలశ్యమైపోయింది.

ఉండుండు. అంటూ గోపాలరావు తనచేతిలోపెట్టిన రెండో ముక్కకి డబ్బులు తీశాడు.

రంగారావు వద్దుసార్! మీరు తిన్లేదు కదా! అన్నాడు.

గోపాలరావు అతనిని నొప్పించలేక— తిన్నాను చాలా బాగుంది అన్నాడు.

రంగారావు నవ్వేడు — లేదు సార్! మీరు తినేదు. నాకు రెండు కళ్ళు లేక పోతే శరీరం అంతా కళ్ళే! లేకపోతే ఈ బిజినెస్ ఎలాచేస్తున్నాను? అన్నాడు.

అతను వెళ్ళిపోయిన వేపు చూస్తూ సుమిత్ర— అంత తెలివి తేటలున్న అక్రూరాడు! కళ్ళుంటే నిజంగానే చక్రవర్తి యేవాడేమో అంది.

అదే సమయంలో గోపాలరావుకూడా మనసులో అదే అనుకుంటున్నాడు. ఊరికే అన్నారా—శిరసిపయనం ప్రధానం అని అన్నాడు పైకి మాత్రం.

వారం రోజులనాడు గోపాలరావు వేలూరు వెళ్తుంటే సుమిత్ర మరీ మరీ చెప్పింది. రంగడికి కళ్ళు బాగుచేయించే ప్రయత్నం చెయ్యమని గోపాలరావు మాటాడివచ్చి రంగడిని వేలూరు పంపించాడు — అక్కడ తన స్నేహితుడికి ఉత్తరం యిచ్చి రంగడు వణికిపోతూ మీ ఋణం ఎలా తీర్చుకుంటానో! అన్నాడు.

గోపాలరావు నవ్వి వచ్చినకళ్ళు సద్వినియోగంచేస్తే నా ఋణమూ, మీ అమ్మ ఋణమూకూడా తీర్చినవాడవవు తావు అన్నాడు

రంగడు మళ్ళీ మళ్ళీ సలాములుచేస్తూ వెళ్ళిపోయాడు. కళ్ళు రాగానే మళ్ళీ

8

వచ్చి మీదయవల్ల లోకాన్ని చూడగలుగుతున్నాను అని కనీసధర్మంగా మాట మాత్రం చెప్పాడా అనుకున్నాడు గోపాలరావు. సుమిత్రకి రంగడికోసం ఎదురుచూడడం ఒక దినచర్య అయిపోయింది. లోకంలో కృతఘ్నులుంటారన్నా జగద్విదితమైనా మరీ ఇంత ఘోరకలా? అని అనుకున్నారు ఇద్దరూ. ఇటువంటి విరాశావాతావరణంలో ఒక ఉత్తరం వచ్చింది వేలూరులో మిత్రుడి దగ్గర్నుంచి.

డియర్ గోపాల్,

రంగడికళ్ళ ఆపరేషన్ సక్సెస్‌ఫుల్. అంతా బాగానే ఉంది. కాని చెప్పకుండా వెళ్ళిపోయాడు ఓన్నరాత్రి. బహుశా నీదగ్గిరికి ఈపాటికి వచ్చేఉంటాడు. కొంచెం మందలించు. కొత్తగా లోకంలోపడిన కుర్రాడికి అమాత్రం జ్ఞానోపదేశం చెయ్యడంలో తప్పులేదు కదూ!....

గోపాలరావుకి ఏమని జవాబివ్వాలో తోచలేదు. రంగడు ఆరోజే రాడు. అతర్వాత పదిహేనురోజుల్లో ఏరోజూ గోపాలరావుకి కనిపించలేదు. సరికదా తప్పించుకు తిరుగుతున్నాడేమో అనిపించింది. అతను ప్రయత్నించిన రంగడి ఆచూకీ దొరకలేదు, అపాత్రదానం చేశానా అని మనసు బాధించసాగింది.

ఆ సమయంలోనే సొంతపనిమీద చిత్తూరు వెళ్ళేడు. రోడ్‌మీద ఏదో ఆలోచిస్తూ తలొంచుకుని వెళ్తున్న అతనిని ఎవరో కుడివేపు పొడిచినట్టయి తలెత్తి చూసేటప్పటికి దొంగ!.... దొంగ.... అన్న కేకలూ ఒక ఫర్లాంగు దూరంలో గుంపూ గమనించి అక్కడికి చేరుకున్నాడు.

జేబుదొంగ.... జేబు కొట్టేసి పారిపోతున్నాడు అన్నారెవరో. గోపాలరావు జేబులో చెయ్యిపెట్టి తృళ్ళిపడ్డాడు. తన పర్సు!

గుంపుని కొంచెం వత్తిగించి చూశాడు రంగడు.

వగరుస్తూ మా అక్కకి జబ్బుగా ఉంది డాక్టరుకోసం పరుగెత్తుతున్నాను, అంటున్నాడు.

"ఓహో!....ఎవరేం మీ అక్క...." ఎవరికి తోచినట్టు వాళ్ళు హేళన చేస్తున్నారు. సరదా తీరక రంగడికి ఒకటీ, రెండు తగిల్నిస్తున్నారు.

గోపాలరావు దగ్గిరికి చేరుకుని రంగడిని పరీక్షగా చూశాడు. వాడు తనని గుర్తుపట్టలేదు. అతడు గుంపు వేపు తిరిగి, "చూడండి—వీడు దొంగకాదు. ఈ పర్సు నాదికాదు. వాళ్ళ అక్కకి జబ్బుగా ఉన్న సంగతి నాకు తెలుసు. మీరంతా వెళ్ళిపొండి." అన్నాడు అతి చాకచక్యంతో ఆ పర్సులో ఉన్న తన విజిటింగ్ కార్డ్ తీసేసి.

అందరూ చెదిరిపోయారు. గోపాలరావు రంగడివేపు ఏహ్యభావంతో ఓ చూపుచూసి గబగబ నడువసాగాడు. కొంతదూరం వెళ్ళేసరికి రంగడు తనవి అనుసరిస్తున్నాడని అర్థం అయింది. గిరుక్కున వెనక్కి తిరిగి "కొత్తగా వచ్చిన కళ్ళు సద్వినియోగమే చేస్తున్నావ" అన్నాడు అవహేళనగా.

రంగడు దెబ్బతిన్నట్టు మెలి తిరుగుతూ, "డాక్టరుగారూ!" అన్నాడు.

చిన్నతనంలోకూడా ఎదురుగా యెంత యిష్టమైన మిఠాయి అయినా, యిస్తే తప్ప తీసుకుని ఎరగను. అలాంటిది ఇప్పుడు ఈ కళ్ళు వచ్చిందగ్గర నుంచీ ఏమిటో .... రంగడుఆగాడు దుఃఖంతో గొంతుక పూడుకుపోగా.

గోపాలరావు పేపరు తీసుకుని ముఖానికి అడ్డంగా పెట్టుకున్నాడు.

సుమిత్ర నీరసం ఆవహించినట్టయి అక్కడున్న కుర్చీలో కూర్చుంది.

రంగడు గోపాలరావుచేతిలోని పేపర్ చూస్తూ "చెప్పండి డాక్టరుగారూ మీకు తెలిసేవుంటుంది. నేనెందుకిలా అయిపోయాను! ఇది వరకెప్పుడూ ఇలాగలేదు. మొదట ఆస్పత్రిలో కళ్ళు రాగానే ప్రక్క బెడ్‌మీద పేషెంటు దగ్గిర ఒక చిన్న అమ్మాయిని చూశాను. ఆ అమ్మాయి చేతికి గాజులున్నాయి. నాకు వాటిమీద లాలస కలిగిందనుకుంటాను, కళ్ళు తిప్పుకోలేకపోయాను. అక్కడ్నుంచి చూసిన ప్రతివస్తువూ ఎలాగైనా తీసుకోవాలని కోరిక. మనసంతా అలకల్లోలంగా తయారైంది. అది భరించలేక ఆస్పత్రిలో చెప్పకుండా వచ్చేశాను. పిచ్చిగా తిరుగుతున్నాను. దానికి తోడు నేను రోడ్‌మీదికి రాగానే ఒకళ్ళిద్దరు నన్ను అనుమానంగా చూస్తూ దూరం దూరంగా జరగడం మొదలు పెట్టారు 'ఆ చూపులు చూడు-దొంగ వెధవలా ఉన్నాడు' - అన్న భావాలు



చాలాచోట్ల వినిపించేయి....నా 'చూపులు' ఎందుకూ ఉన్నాయి డాక్టరుగారూ!"

బొంగురు గొంతుతో రంగడు వేసిన ప్రశ్న గోపాలరావు గుండెల్లో సూటిగా గుచ్చుకుంది,

"చెప్పండి డాక్టరుగారూ! మీకు తెలుసు నేనెందుకిలా ఐపోతున్నాను?"

"రంగా!" — గోపాలరావు పిలుపుకి అక్కడున్న ఇద్దరూ తృళ్ళిపడి అతని మొహంలోకి చూశారు. అతను పాలిపోయి ఉన్నాడు.

ఎక్కడో చూస్తూ యాంత్రికంగా మాట్లాడేడు — "రంగా! ఇన్నిరోజులూ నువ్వు ప్రపంచం చూడకపోవడంచేత ఇప్పుడు అదంతా స్వంతం చేసుకోవాలని సైకలాజికల్ రియాక్షన్ కావచ్చు. నువ్వు స్వతహా బుద్ధిమంతుడివి. ఒక వారంరోజులపాటు నిన్ను నువ్వు అదుపులో పెట్టుకోడానికి ప్రయత్నించు. తర్వాత కావలిస్తే మళ్ళీ చెక్ చేయిస్తాను" అన్నాడు.

"నిజమేనా?" అన్నాడు రంగడు నమ్మలేనట్టు.

అవునన్నట్టు గోపాలరావు తలూపి గబగాబా వెళ్ళిపోయాడు. రంగడు తలొంచుకుని సుమిత్రతో 'వస్తానమ్మా' అనేసి వెళ్ళిపోయాడు.

సుమిత్ర చాలాసేపు అలా కూర్చుని ఉండిపోయింది. "వీడు ఎలాగైనా బాగుపడితే బాగుండు"నని మౌనంగా ప్రార్థిస్తోందామె.

ఆరాత్రి గోపాలరావు పిచ్చిగా పక్కమీద దొర్లుతూ "తప్పంతా నాది సుమిత్రా!" అన్నాడు. సింఘాల్ వేసిన చిత్రంలోలా ఎటుచూసినా రంగడికళ్ళు అతనివేపే చూస్తున్నట్టు అనిపిస్తోంది అతనికి.

"ఏం?" అని అడిగింది సుమిత్ర.

"ఆ కళ్ళు ఒక దొంగవి. అతడు చచ్చిపోతూ పశ్చాత్తాపంతో కళ్ళు "ఐ బ్యాంగ్"కి దానంచేసి చచ్చిపోయాడు."

"తెలిసి తెలిసి మీరు...." అంది సుమిత్ర కఠినంగా.

"లేదు, లేదు. నేను ఈ ఫలితాన్నూహించలేదు." అన్నాడు గోపాలరావు నెత్తి కొట్టుకుంటూ.

"వారంనాడు వాడొస్తే ఏం చేస్తారు?"

గోపాలరావు తెలీదన్నట్టు చేతులు తిప్పాడు....వాళ్ళు వారం రోజులవరకూ ఎదురు చూడనక్కర్లేకపోయింది. నాలుగు రోజులనాడు పేపర్లో పెద్ద పెద్ద అక్షరాల్లో మద్రాసులో ఒక పెద్ద బ్యాంక్‌లో చోరీ అయినట్టు పడింది. మర్నాడు అదే పేపర్లో ఇంకా వివరాలు ఇస్తూ—'రంగడనే క్రూరవాడు స్వయంగా పట్టుబడడమే కాకుండా ముఠా వివరాలన్నీ ఇచ్చేడనీ. శిక్షపూర్తిగా అనుభవించాల్సి పట్టుబడుతున్నాననీ ప్రకటించారు.

గోపాలరావు నిట్టూర్పు విడిచి, "నిజంగా దొరబిడ్డవేనోయ్" అన్నాడు.

సుమిత్ర కనుకొలుకుల్లోంచి జారిన ఒక కన్నీటిచుక్క చీరె మడతల్లో ఇంకిపోయింది.

దూరాన ఓ తల్లి హృదయం కలుక్కుమంది.

★